# 3,500 mobile phones recovered this year

CITY BUREAU
Hyderabad



*Total of 1,130 mobiles worth Rs 3.5 crore were recovered last month.*

Rachakonda Police have recovered 3,694 mobile phones which were either lost or stolen and handed them to their owners, this year so far.

Various wings of Rachakonda Police in collaborative efforts recovered the phones using the Central Equipment Identity Register (CEIR) portal. In the last one month, 1,130 mobile phones which were either lost or stolen, worth Rs 3.5 crore, were recovered and handed over to their owners on Tuesday. Rachakonda Police Commissioner G Sudheer Babu urged citizens to report lost mobile phones either at their nearest police station or directly through the CEIR portal, which was accessible online.

He advised citizens to protect the valuable information stored in mobile phones.

# Rachakonda Police Recover Lost Phones Worth ₹3.5 Crores

**TPN Correspondent | Hyderabad**

In a significant move to aid citizens, Rachakonda Police Commissionerate has successfully recovered and returned 1,130 lost and stolen mobile phones to their rightful owners. The total value of the recovered devices is estimated at ₹3.5 crores, according to Rachakonda Commissioner of Police Sudheer Babu.

The recovery operation covered complaints received across various police stations, including LB Nagar, Malkajgiri, and Bhuvanagiri. Utilizing the Central Equipment Identity Register (CEIR) portal developed by the central government, police teams identified and traced the devices.

Addressing the media, Commissioner Sudheer Babu stated that the initiative reflects the police department's commitment to public service through the use of modern technology. "We aim to use technology to serve people better. Anyone who loses their mobile phone should report it and make use of the CEIR portal to help trace it," he advised.

Many beneficiaries expressed gratitude to the police for their swift and effective action. The recovered phones were handed over during a formal event organized by the Commissionerate, reaffirming public trust in police efforts to safeguard personal property.



# రూ.3.5 కోట్ల విలువైన 1130 మొబైల్ లు స్వాధీనం.

## రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్.







రంగారెడ్డి జిల్లా బ్యూరో జూన్ 24,(పద్మక్రాంతి ప్రతినిధి):

రెండు నెలల వ్యవధిలో ప్రత్యేక బృందాలు రూ. 3.5 కోట్ల విలువైన 1130 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని రాచకొండ పోలీసులు తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ మొబైల్ ఫోన్‌లను నిజమైన యజమానులకు అందజేసి వారితో మాట్లాడారు. ఈ విషయంలో రాచకొండ పోలీసుల పనితీరుపై వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. మొబైల్ ఫోన్లలో నిల్వ చేయబడిన విలువైన సమాచారాన్ని రక్షించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. పోలీస్ కమిషనర్ రాచకొండ పోలీస్ చేతుల నుండి తమ మొబైల్ పరికరాలను స్వీకరించినందుకు నిజమైన యజమానులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈవిషయంలో రాచకొండ పోలీసుల పనిని ప్రశంసించారు.

ఈవిషయంలో డిసిపి క్రైమ్స్ వి. అరవింద్ బాబు ఎసిపి క్రైమ్స్ శ్రీ కరుణ సాగర్, ప్రత్యేక బృందాల సిసిఎస్, ఐటి సెల్ అధికారుల కృషిని రాచకొండ పోలీస్ కమిషనర్ అభినందించారు. బృందాలను మరింతగా కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి సిసిఎస్‌లో ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, ఎఎస్ఐ, హెచ్‌సి, పిసితో పాటు సిఇఐఆర్ పోర్టల్ ఇన్‌చార్జ్‌లతో కూడిన ప్రత్యేక బృందాలు, ప్రత్యేక బృందాల పనిని పర్యవేక్షించిన నోడల్ ఆఫీసర్‌గా శ్రీ కరుణ సాగర్, ఏసిపి క్రైమ్స్ ఉన్నారు.

### మొబైల్ పరికరాల వినియోగం

పెరుగుతున్నందున మొబైల్ ఫోన్‌ల దొంగతనం వల్ల మరింత నష్టం పెరుగుతోంది. ఈ ఫోన్‌లను వివిధ మార్గాల ద్వారా పొందిన వివిధ వ్యక్తులు ఉపయోగిస్తున్నారు. దొంగిలించిన మొబైల్ ఫోన్‌లను గుర్తించడానికి సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (సీఈఐఆర్) పోర్టల్ సౌకర్యం ఉందన్నారు. రాచకొండ ఐపీఎస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఈపోర్టల్ ఉపయోగించి పోగొట్టుకున్న, దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను తిరిగి పొందడానికి ఐటీ సెల్ సహాయంతో సిసిఎస్ ఎల్బీనగర్, మల్కాజ్‌గిరి, భువనగిరిలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. రెండు నెలల వ్యవధిలో ప్రత్యేక బృందాలు రూ. 3.5 కోట్ల విలువైన 1130 మొ-బైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని రాచకొండ పోలీసులు తెలిపారు.

### రికవరీ చేయబడిన మొబైల్ ఫోన్ల సంఖ్య

ఎల్బి నగర్ లో 706, మల్కాజ్‌గిరిలో 312, బోనగిర్ లో 112, మొత్తం 1130 స్వాధీనం చేసుకున్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు రాచకొండ పోలీసులు సుమారు 3694 మొబైల్ ఫోన్‌లను (పైన రికవరీతో సహా) స్వాధీనం చేసుకున్నారు.

### ప్రజలకు సలహా.

దొంగతనం చేయబడిన మొబైల్ ఫోన్‌లను కొనడం, అమ్మడం నేరం.

అధికారిక బిల్లు లేకుండా మొబైల్ ఫోన్‌లను కొనవద్దు.

మొబైల్ పరికరంలో వినియోగదారుడి వ్యక్తిగత డేటా ఉంటుంది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు, సంచరిస్తున్నప్పుడు మొబైల్ ఫోన్‌లను సరిగ్గా భద్రపరుచుకోవాలి.





నేరస్థులు నేర కార్యకలాపాలు మరియు సైబర్ నేరాల కోసం దొంగతనం మొబైల్‌లను ఉపయోగించవచ్చు. బలమైన భద్రతా పాస్ వర్డ్‌లను ఉపయోగించాలి. ఫైండ్ మై డివైస్ సెట్టింగ్‌ను సక్రియం చేయాలి.

విలువైన సమాచారం కోల్పోకుండా ఉండటానికి ఎప్పటికప్పుడు బ్యాకప్ డివైజ్ డేటా, మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే పోలీసులకు నివేదించండి.

# రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో
# బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత

**రూ.3.5కోట్ల విలువైన 1130 సెల్‌ఫోన్ల స్వాధీనం**

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రూ.3.5కోట్ల విలువైన 1130సెల్‌ఫోన్లను (పోగొట్టుకున్న, చోరీకి గురైన) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాచకొండ సీపీ చేతులు మీదుగా బాధితులకు అందజేశారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 706 సెల్‌ఫోన్లను స్వాధీనం చేయగా, మల్కాజ్‌గిరి పరిధిలో 312, భోనగిరి పరిధిలో 112 మొత్తం 1130 ఫోన్లను స్వాధీనం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. రాచకొండ కమిషనరేట్‌లో పరిధిల్లో సెల్‌ఫోన్ల దొంగలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నిందితులను అరెస్టు చేస్తున్నామని తెలిపారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (సీఈఐఆర్) పోర్టల్‌తోపాటు సీసీఎస్, ఐటీ సెల్ సహాయంతో భారీ ఎత్తున సెల్‌ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఈ ఏడాది దాదాపు 3694 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని తెలిపారు. బాధితుల వివరాలను తీసుకుని, నిర్ధారించిన తర్వాత సెల్‌ఫోన్లను అందజేశామని తెలిపారు. సెల్‌ఫోన్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని, రద్దీ ప్రాంతాల్లో బస్టాండ్స్, మార్కెట్ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చోరీ చేసిన సెల్‌ఫోన్లతో నిందితులు చోరీలకు, సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. సెల్‌ఫోన్ వినియోగించేవారు సెల్‌ఫోన్ డేటాను జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని, పాస్‌వర్డ్‌లను ఎప్పటికప్పుడు మార్చుకోవాలని సూచించారు. ఎవరైనా సెల్‌ఫోన్ల పోగొట్టుకున్నా, చోరీకి గురైనా వెంటనే పోలీసులకుగానీ, ఆన్‌లైన్‌లో గానీ వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. దొంగతనం చేసిన సెల్‌ఫోన్లను కొనడం, అమ్మడం నేరమని, గుర్తుతెలియని వ్యక్తుల కట్టల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు. పోయిన సెల్‌ఫోన్ల అందుకున్న బాధితులు సంతోషానికి గురయ్యారు.



రాచకొండ సీపీకి, పోలీసులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ వీ.అరవింద్ బాబు, ఏసీపీ కరుణసాగర్, సీసీఎస్, ఐటీసెల్ పోలీస్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ల, కానిస్టేబుళ్లు, బాధితులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 2 నెలల్లో.. రూ. 3. 5కోట్ల విలువైన

# 1,130 ఫోన్ల రికవరీ

### బాధితులకు అందజేసిన సీపీ సుధీర్‌బాబు



సెల్‌ఫోన్లను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, జూన్ 24 (ఆంధ్రజ్యోతి): రాచకొండ సీసీఎస్, ఐటీ సెల్ పోలీసులు సమష్టిగా కృషి చేసి రెండు నెలల్లో రూ.3.5 కోట్ల విలువైన 1,130 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. నేరెడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో మంగళవారం సీపీ విలేకరులకు వివరాలు వెల్లడించారు. రద్దీగా ఉండే రైల్వేస్టేషన్‌లు, బస్టాండులు, నిర్మానుష్య ప్రాంతాల్లో ఒంటరిగా వెళ్తున్న వారి నుంచి కొందరు చాకచక్యంగా సెల్‌ఫోన్లు కొట్టేసి ఉడాయిస్తున్నారని సీపీ తెలిపారు. బాధితులు ఇచ్చిన ప్రతి కంప్లైంట్‌ను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ (సీఈఐఆర్) పోర్టల్‌లో నమోదు చేసి, సెల్‌ఫోన్ల జాడను గుర్తించి వాటిని నేరస్థుల నుంచి, కొనుగోలు చేసిన వ్యాపారుల నుంచి రికవరీ చేస్తున్నామని వెల్లడించారు. కొన్ని ఫోన్‌లను యూపీ, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ నుంచి రికవరీ చేయాల్సి వచ్చిందన్నారు. రెండు నెలల్లో (60 రోజుల్లో) 1,130 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. వాటి విలువ రూ.3.5 కోట్లు ఉంటుందని వెల్లడించారు. తక్కువ సమయంలో ఇంత ఎక్కువగా ఫోన్లు రికవరీ చేసిన సిబ్బందిని సీపీ అభినందించారు. పోయిందనుకున్న ఫోన్ రికవరీ చేసి అందించిన రాచకొండ పోలీసులకు రుణపడి ఉంటామని బాధితులు నాచారానికి చెందిన నిఖిత, శరణ్య కృతజ్ఞతలు తెలిపారు.

# బాధితులకు 1130 చరవాణుల అప్పగింత



ఫోన్లు అందజేస్తున్న సీపీ సుధీర్ బాబు

నేరేడ్‌మెట్: అసలు మూలాలు లేని చరవాణులను ప్రజలు కొనుగోలు చేయొద్దని రాచకొండ సీపీ సుధీర్‌బాబు పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చోరీకి గురైన 1130 ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఈఐఆర్ పోర్టల్ సహకారంతో స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ రూ.3.5 కోట్లు ఉంటుందన్నారు. ఎల్బీనగర్ జోన్ నుంచి 706, మల్కాజిగిరి -312, భువనగిరి-112 ఫోన్లను వాటి యజమానులకు ఇచ్చామన్నారు. డీసీపీ క్రైం అరవింద్ బాబు, ఏసీపీ క్రైం కరుణ సాగర్, సీసీఎస్ ఐటీ సెల్ సభ్యులను అభినందించారు.



మొబైల్ ఫోన్‌లను యజమానులకు అందచేస్తున్న సీపీ సుధీర్‌బాబు

# 1130 మొబైల్ ఫోన్ల రికవరీ

**అల్వాల్:** డిజిటల్ వాడకం పెరిగినందున మొబైల్ దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత రెండు నెలల్లో పోగొట్టుకున్న రూ.3.5 కోట్ల విలువ గల 1130 మొబైల్ ఫోన్‌లను పోలీసులు రికవరీ చేసి మంగళవారం వారి యజమానులకు అందచేశారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇతరులు ఆ ఫోన్‌తో మిమ్మల్ని బెదిరింపులు, వేధింపులకు గురిచేసే అవకాశం ఉందన్నారు. మొబైల్ ఫోన్ల రికవరీకి కృషి చేసిన డీసీపీ క్రైమ్స్ అరవింద్‌బాబు, ఏసీపీ క్రైమ్స్ కరుణసాగర్, సీసీఎస్ ప్రత్యేక బృందాలు, ఐటీ సెల్ అధికారులను ఆయన ప్రశంసించారు.



# 1130 మొబైల్ ఫోన్లు రికవరీ

**హైదరాబాద్, ముద్ర:** సెల్లను రాచకొండ క్రైమ్ పోలీసులు స్వాధీనామ చేసుకున్నారు. నేరేడ్మెట్ కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి అరవింద్ బాబుతో కలిసి మంగళవారం రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీఇఆర్ పోర్టల్ ద్వారా 1130 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు సిపి తెలిపారు. వీటిలో ఎల్బీనగర్ డివిజన్లో 706, మల్కాజిగిరి డివిజన్లో 312, భువనగిరి 112, మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అందజేశామని తెలిపారు . మొబైల్ ఫోను పోయిన వెంటనే ఈసీఇఆర్ పోర్టల్ నమోదు చేసుకోవడం ద్వారా మొబైల్ లొకేషన్ గుర్తించే రికవరీ చేశామని ఆయన తెలిపారు. చోరీకి గురైన సెల్ ఫోన్లు జాడను గుర్తించి వాటిని నేరస్థుల నుంచి ,కొనుగోలు చేసిన వ్యక్తుల నుంచి రికవరీ చేశామని సిపి వెల్లడించారు. ఫోన్ల రికవరీ ప్రక్రియను కేవలం రెండు నెలలో 1130 ఫోన్లను రికవరీ చేశామన్నారు. దొంగతనం చేసిన మొబైల్ ఫోన్లను కొనడం, అమ్మడం నేరమని, చౌకగా లభిస్తున్నాయని మొబైల్ ఫోన్లను ప్రజలు కొనకూడదని సిపి తెలిపారు. మొబైల్ యజమానులు తమ మొబైల్ ఫోన్లు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, ప్రయాణించేటప్పుడు రద్దీ ప్రాంతాలలో మొబైల్ ఫోన్ చోరీలు కాకుండా చూసుకోవాలన్నారు. దొంగలించబడిన మొబైల్ ఫోన్లతో నేరస్తులు నేర కార్యక్రమాలు, సైబర్ నేరాలకు ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయని కాబట్టి మొబైల్ ఫోన్లు చోరీలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగలించబడిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రత్యేక ఈ పోర్టల్ ద్వారా ప్రజలకు మొబైల్ ఫోన్లను అతి తక్కువ కాలంలోనే రికవరీ చేసినందుకు పోలీస్ విభాగాలను ఆయన ప్రశంసించారు.ఇక దొరకవుని ఆశలు వదులుకున్న సెల్ ఫోన్ లను పోలీసుల ద్వారా అందుకుంటున్న బాధితుల్లో ఆనందం వ్యక్తం చేశారు.

వార్త

25 Jun 2025 - Page 4

# దొంగిలించబడిన 3.5 కోట్ల విలువైన 1130 మొబైల్స్ ఫోన్ల స్వాధీనం



నేరెడ్ మెట్, రాచకొండ కమిషనరేట్, జూన్ 24 ,ప్రభాతవార్త

దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను కొనడం గాని అమ్మడం గాని చేస్తే నేరమని,అందుకు శిక్షాహరువులు అవుతారని రాచకొండ సిపి సుధీర్ బాబు పేర్కొన్నరు. మంగళవారం నేరే డుమెట్ కమిషనరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో రెండు నెలల వ్యవదిలో పోగొట్టుకున్న 3.5 కోట్ల విలువైన 1130 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. రాచకొండ ప్రత్యేక బుందాలైన సిసిఎస్ ఎల్బీనగర్ మల్కాజ్గిరి భువనగిరి ఐటీ సెల్ సహాయంతో, మొబైల్ ఫోన్లను రికవరీ చేయ డానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ తో  ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 76 మల్కా జిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 312 బోనగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 112 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంవ త్సరం రాచకొండ పోలీసులు దాదాపు 3694 మొబైల్ ఫోన్లను రికవ రీ చేశారు. దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను నిజ మైన యజమానులకు రాచకొండ నేరే డ్ మెట్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అందీయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సెల్ఫోన్ యజమానులు తమ అభిప్రాయాలను సిపి సుధీర్ బాబు ముందు వెలిబుచ్చారు. అదేవిధంగా రాచకొండ పోలీసుల పనితీరుపై వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. మొబైల్ ఫోన్లలో నిల్వ ఉన్న విలువైన సమాచారాన్ని జాగ్రత్త గా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.శబాష్ రాచకొండ పోలీసులు:సెల్ ఫోన్ యజమానులు విలువైన సమాచారంతో కూడిన తమ మొబైల్స్ ను తిరిగి రాచకొండ పోలీసులు తెచ్చి ఇవ్వడంతో వాళ్ల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పోలీస్ల పని తీరుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.. రాచకొండ పోలీసుల పనితీరును ప్రశంసించారు. నేరాల నియంత్రణ అధికారి డిసిపి అరవింద్బాబు, ఏసీపి కరుణాసాగర్, ప్రత్యేక బృందాల సిసి ఎస్, ఐ టి సెల్ అధికారులను సుధీర్ బాబు అభినందించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి మొబైల్ వాడకం విధిగా మారిందని అన్నారు. సెల్ఫోన్ బిల్లులు లేకుండా ఫోన్లను కొనుగోలు చేయవద్దని వినియోగదారులకు సూచించారు. మొబైల్ పరికరం వినియోగదారులు తమ వ్యక్తిగత డాటాను జాగ్రత్తపరచుకోవాలని సూచించారు. ప్రయాణంలో, రద్దీప్రాంతాలలలో తమ వెంట ఉన్న మొబైల్ ఫోన్లను సరిగ్గా భద్రపరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా తమ మొబైల్ డేటా గాని, విలువైన సమాచారం గానీ దొంగిలించబడకుండా బలమైన భద్రత పాస్వర్డ్లను పెట్టే విధంగా సెట్టింగ్ చేసుకోవాలని తెలిపారు. తమ మొబైల్ దొంగిలించబడిన పోయిన వెంటనే విలువైన సమాచారాన్ని కోల్పోకుండా ఉండటానికి బ్యాకప్ డేటాను ఎప్పటికప్పుడు రూపొందించుకోవాలి అని సూచించారు.

# 1,130 సెల్‌ఫోన్లు రికవరీ

## బాధితులకు అప్పగించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు



సిటీబ్యూరో, జూన్ 24 (నమస్తే తెలంగాణ): ఇటీవల మొబైల్ ఫోన్లు చోరీకి గురికావడం, మిస్సింగ్ కావడం ఎక్కువగా జరుగుతుందని, సెల్‌ఫోన్ యజమానులు జాగ్రత్తగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. రాచకొండ పరిధిలో చోరీ, మిస్సింగ్‌కు గురైన 1,130 ఫోన్లను రికవరీ చేసి, ఆయా ఫోన్‌ల యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంగళవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ.. సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ(సీఈఐఆర్) ద్వారా పోయిన ఫోన్లను గుర్తించి, వాటిని రికవరీ చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్, మల్కాజిగిరి, భువనగిరి సీసీఎస్ పోలీసులు ఐటీ సెల్ సహకారంతో ఈ ఫోన్లను రికవరీ చేసినట్లు సీపీ తెలిపారు. రెండు నెలల వ్యవధిలో రూ.3.5 కోట్ల విలువైన 1130 మొబైల్ ఫోన్లను ప్రత్యేక బృందాలు రికవరీ చేశాయన్నారు. ఆయా సెల్‌ఫోన్ల యజమానులకు సీపీ ఫోన్లను అప్పగించి.. రాచకొండ పోలీసుల పని తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పోయిన ఫోన్లు తమ చేతికి అందడంతో సెల్‌ఫోన్ యజమానులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డీసీపీ వి.అరవిందబాబు, ఏసీపీ కరుణసాగర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.